ప్రజాశక్తి

ఆదివారం 11 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

మాట్లాడుతున్న గంగయ్య

ప్రజాశక్తి-కొల్లూరు

బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తోందని, ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశం కొల్లూరులో ప్రజాసంఘాల కార్యా లయంలో శనివారం సిపిఎం మండల నాయ కులు బి.సుబ్బారావు అధ్యక్షతన నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా గంగయ్య మాట్లాడారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. బంద్‌కు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని తెలియజేశారు. 2014లో కేంద్రంలో అధి కారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ లను అమలుపరచకుండా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. భారత రాజ్యాం గాన్ని ఉల్లంఘిస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్, నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, పి.నాగమల్లేశ్వరరావు, కృపానందం పాల్గొన్నారు.

పిల్లలు ఆనందంగా ఉంటేనే..

ప్రపంచం పచ్చగా ఉంటుంది..

- పిల్లల్లో ప్రతిభాపాఠవాలు పెంపొందేందుకు బాలోత్సవం ఎంతో ఉపయోగకరం
- వచ్చే ఏడాది ఇంకా ఎక్కువమంది విద్యార్థులతో నిర్వహించాలి
- మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పిల్లలు ఆనందంగా ఉంటేనే ప్రపంచం పచ్చగా ఉంటుందని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పిల్లల ప్రథమ పండుగ ప్రకాశం బాలోత్సవం శనివారం ముగిసింది. జిల్లాస్థాయిలో ఈ నెల 9,10 తేదిలలో ఒంగోలులోని పివిఆర్ బాలుర పాఠశాలలో ఈ బాలోత్సోవాలు నిర్వహించారు. జిల్లా నలుమూల నుంచి సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు ఈ బాలోత్సవంలో భాగస్వాములయ్యారు. రెండోరోజు ముగింపు సభ బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో ▶ 2లో

నృత్యం చేస్తున్న విద్యార్థినులు



కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న టిడిపి నాయకులు

మెప్మా రుణాల కుంభకోణంపై

విచారణ జరిపించండి

కలెక్టర్‌కు టిడిపి నేతల వినతి 8లో

'శంఖారావం'ను విజయవంతం చేయాలి 4లో

జగన్‌రెడ్డి పాలనలో

ఒక్క బీసీకైనా రుణం ఇచ్చారా? 2లో

సచివాలయాల ద్వారా

గ్రామ సమస్యలు పరిష్కారం

- ముఖ్యమంత్రి ఆలోచన అమోఘం
- రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

సచివాలయాల ద్వారానే గ్రామాల్లో సమస్యల పరిష్కార మయ్యే విధంగా చేసిన ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆలోచన అమోఘమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, వైసిపి కొండపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం నాడు శింగరాయకొండ మండలం పాకల సచివాలయంను ప్రారంభోత్సవం చేశా రు. ముందుగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ వి.వై కోటారెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాకలలో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించి.. అనంతరం సచివాలయాన్ని ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాల నిర్మాణం ద్వారా ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. రూ.43 లక్షలా 60 వేలతో ఈ సచివాలయాన్ని నిర్మించడం జరిగింద న్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ రవీంద్రబాబు, ఏఈ కోట శ్రీహరి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర అందకే..

రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు..

- 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య

మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-పంగులూరు

'పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందక రైతులు దేశవ్యాప్తంగా నాలుగు లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6,400 మంది ఆత్మహత్య చేసు కున్నారు..' అని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పేర్కొన్నారు. ప్రభుత్వాల రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. పంగులూరు లోని రోటరీ క్లబ్ భవనంలో శనివారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కష్ణయ్య మాట్లాడారు. ఏడాదికి పైగా నడిచిన ఢిల్లీ రైతు ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసిందని, అయితే మరో రూపంలో వాటిని అమలు చేస్తోందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించాలని, రాయితీలు పెంచి, స్వామినాథన్ కమిటీ సిఫా ర్సులను అమలు చేయాలని కోరారు. నూతన భూ హక్కుల చట్టాన్ని ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేశారు. రైతుసంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ దేశవాప్తంగా ప్రజలు బిజెపితో మరో స్వాతంత్ర పోరాటం చేయాలని కోరారు. జిల్లా మహిళా సంఘం నాయకురాలు రాయిని కృష్ణకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో పాడి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రైవేట్ పాల కేంద్రాలు ధరలు తగ్గించి రైతులను ఇబ్బంది పెడుతున్నాయ న్నారు. కౌలు రైతుసంఘం బాపట్ల జిల్లా అధ్య క్షులు రాయిని వినోద్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, కౌలు రైతుసంఘం మండల అధ్యక్షుడు వేమూరి సునందబాబు, జిల్లా రైతు సంఘం నాయకుడు వీరవల్లి కృష్ణమూర్తి మాట్లాడారు.

పిల్లలు ఆనందంగా ఉంటేనే.. ప్రపంచం పచ్చగా ఉంటుంది..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. బాలోత్సవం కమిటీ నుంచి కొమ్మోజి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పిల్లల్లో ఉన్న ప్రతిభాపాఠవాలు, వారిలోని అభిరుచులను పెంపెందించ డానికి బాలోత్సవాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. బాలోత్సవాల నిర్వహణ వెనుక ఎంతో కష్టం దాగి ఉందని, ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చాల్సి ఉందని వివరించారు. ఎంత శ్రమకోర్చినా పిల్లల పండుగ చూసి మైమరిచి పోవడం జరుగుతోందన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది మరింత ఎక్కువ మంది విద్యార్థులతో ఒంగోలు బాలోత్సవం జరపాలని ఆకాంక్షించారు. మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎవి పుల్లారావు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి బాలోత్సవాల నిర్వహకులు డివి.రాజు మాట్లాడుతూ భవిష్యత్తుల్లో మన విద్యావిధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆనంద్ గ్రానైట్స్ అధినేత కోదండపాణి మాట్లాడుతూ విద్యార్థుల గ్రేడ్‌లతో పాటు వారిలోని ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పివిఆర్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక మాట్లాడుతూ బాలోత్సవాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఎక్కువగా భాగస్వామ్యం చేసి.. ప్రోత్సహించాలని కోరారు. సభ అనంతరం రెండు రోజుల పాటు బాలోత్సవంలో పాల్గొని వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ రెండు రోజుల బాలోత్సవంలో లోపాలను సవరించుకొని ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది ఎక్కువ మంది విద్యార్థులతో ప్రకాశం బాలోత్సవాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు బాలోత్సవం కమిటీ నిర్వాహకులు కె.సుబ్రహ్మణ్యం, ఓ.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు, యు.భాస్కర్, బి.తిరుపతయ్య, ఎకె.అబ్దుల్ హై, కె.నరసింహారావు, దామా శ్రీనివాసులు, సిహెచ్.వినోద్, కెఎఫ్.బాబు, జి.ఉమామహేశ్వరి, వి.బాలకోటయ్య, బి.లక్ష్మీనారాయణ, అమరావతి బాలోత్సవం నిర్వాహకులు యువి.రామరాజు పాల్గొన్నారు.

డేవిడ్‌రాజు పర్యటన

ప్రజాశక్తి-పుల్లలచెరువు

యర్రగొండపాలెం మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు శనివారం పుల్లలచెరువులో పర్యటించారు. ముందుగా బస్టాండ్ సెంటర్లో ఉన్న మహనీయులకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు మాట్లాడుతూ అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం దొందు దొందే అని విమర్శించారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విద్యావంతుడయిన తన పెద్ద కుమారుడు పాలపర్తి విజేషు రాజును యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం నిర్ణయిస్తుందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎన్నో మంచి పనులు చేశానని, తన అబ్బాయి కూడా అన్ని విధాలా అనుకూలమైన వ్యక్తి అన్నారు. గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు పాలపర్తి విజేష్ రాజుతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చందవరం బౌద్ధస్తూపాన్ని తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-దర్శి

దొనకొండ మండలం చందవరం సమీపాన ఉన్న బౌద్ధ స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని బౌద్ధ భిక్షులు బౌద్ధహీన్ అన్నారు. స్థానిక రామాలయంలో విలేకర్ల సమావేశం భగత్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీలంకకు చెందిన బౌద్ధహీన్ బౌద్ధమత ప్రచారం కోసం ప్రపంచం అంతా తిరుగుతూ శనివారం చందవరం బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. అక్కడ పది ఎకరాలు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వం అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్, ప్రముఖ విద్యావేత్త సుబ్బయ్య, ఏఐటీయుసీ నాయకులు హనుమంతరావు బౌద్ధహీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పేదలకు అండ..టిడిపి జెండా: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి

బడుగు, బలహీనవర్గాలకు తెలుగుదేశం పార్టీ జెండా అండగా ఉంటుందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం రాత్రి కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పాతూరులో మన ఊరు - మన ఉగ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్రకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. 15 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. పార్టీలో చేరిన చీర్ల నాగార్జున యాదవ్, చింతం బాలకృష్ణ యాదవ్, చింతం కిరణ్, కుమార్ యాదవ్, చీర్ల హరికృష్ణ యాదవ్, పాశం వెంకటరావు యాదవ్, చెన్నుబోయిన దీన్ దయాళ్ యాదవ్, పాశం నాగేంద్ర యాదవ్, ముడియం శివ యాదవ్, షేక్ నాయబ్, దిబ్బమడుగు భరత్ కుమార్ యాదవ్, పఠాన్ ఖాదర్ ఖాన్, మస్తాన్, దగ్గు సాయిరాం, నూకల భార్గవ్, దుగ్గిలి పవన్ కుమార్ లకు టిడిపి కండువాలు కప్పి డాక్టర్ ఉగ్ర స్వాగతం పలికారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, చెరుకూరి నరసింహారావు, తమ్మినేని వెంకటరెడ్డి, జాన్సన్, అచ్చాల రవి, గుడిపాటి ఖాదర్, బుల్ల బాలబాబు, నంబల కొండయ్య, కరణం అరుణ, చింతలపూడి తిరుపాలు, ఈదర రవికుమార్, పాలూరి సత్యం, ఆనారాయణ, దొరసాని, వాజిదా బేగం, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి పాలనలో

ఒక్క బీసీకైనా రుణం ఇచ్చారా?

టీడీపీ గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల

ప్రజాశక్తి-అర్ధవీడు

మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

మండలంలోని దొనకొండ గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు మాజీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న జగన్‌రెడ్డి ఒక్క బీసీకి అయినా సబ్సిడీ రుణం అందించారా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి బీసీలకు వెన్నుపోటు పొడిచాడని అన్నారు. ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకపోగా వారిపై దాడులు చేయటం, అక్రమ కేసులు పెట్టటం వంటి చర్యలకు తెగబడుతున్నారని అన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో బీసీ సోదరుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశాడని అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో బీసీ భవనాలను మంజూరు చేసి పనులను ప్రారంభిస్తే ఈ వైసీపీ పాలకులు ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం కృషి చేసింది తెలుగుదేశం పార్టీ అని, మళ్లీ అధికారంలోకి రాగానే గతంలో అందించిన పథకాలతో పాటు బీసీలను అన్ని విధాలుగా ఆదుకొనే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ టీడీపీ, జనసేనలకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొణతం రంగారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఈర్ల ఎర్రన్న యాదవ్, స్థానిక సర్పంచ్ సిరివెళ్ల ఎస్తేరు రాణి, మాజీ సర్పంచ్ బండి నారాయణరెడ్డి, యాచవరం సర్పంచ్ పీరయ్య, పాపినేనిపల్లె సర్పంచ్ పుల్లారావు, మాజీ ఎంపీటీసీ మండ్ల రంగయ్య, బోయపాటి వెంకటేశ్వర్లు, బియ్యాల నారాయణ, ఉపాధ్యక్షులు సూరె కృష్ణయ్య పాల్గొన్నారు.

అవినీతికి తావు లేకుండా సుపరిపాలన

వైసిపి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్

ప్రజాశక్తి-కనిగిరి

ఆసరా చెక్కు అందజేస్తున్న దద్దాల నారాయణ

ప్రజా సంకల్ప యాత్రలో పేద ప్రజల బాధను నేరుగా చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా ప్రజలందరికీ నేరుగా వారి ఖాతాలోనే డబ్బులు జమ చేస్తూ అవినీతికి ఎక్కడా తావు లేకుండా మంచి పరిపాలన అందిస్తున్నారని కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.వైఎస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆసరా కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ పాల్గొనగా కనిగిరి మండలం, పట్టణం పొదుపు సంఘాల మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెడుతూ పేద మహిళలందరికీ రుణమాఫీ కోసం సంకల్పించిన ఆసరా ద్వారా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తూ వారికి చేయూతనందిస్తున్న జగనన్నకు మహిళలందరూ అండగా నిలవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పొదుపు సంఘాల మహిళలకు సుమారు రూ.25 వేల కోట్ల పైచిలుకు బకాయిలను నాలుగు విడతలుగా రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెడుతూ నేడు నాలుగో విడత డబ్బు జమ చేశారన్నారు. కనిగిరి మండలం, పట్టణానికి ఇంచుమించు పదమూడు కోట్ల రూపాయలు జమ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ దంతులూరు ప్రకాశం, మున్సిపల్ కమిషనర్ జోసెఫ్, మెప్మా టిఎంసి రఘు, ఐకెపి ఎపిఎం, జీవరత్నం, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

వైఎస్ఆర్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. వైఎస్ఆర్ క్రాంతి పథం పిసిపల్లి మండల ఎపిఎం జి సత్యానందం అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 517 గ్రూపులలోని 5,096 మంది లబ్ధిదారులకు రూ.3,40,26,000 విలువ గల చెక్కులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ క్రాంతి పథం కనిగిరి ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాణ్, ఎంపిడిఓ డివి రమణారెడ్డి, వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్, పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, కనిగిరి, హెచ్‌ఎం పాడు జడ్‌పిటిసిలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు పోలు జయరామిరెడ్డి, ఎంపిపి అత్యాల జఘన్య పాల్గొన్నారు.

తిమ్మాపురంలో డీప్‌బోరు ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తిమ్మాపురంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ప్రజాప్రతినిధులు శనివారం డీప్ బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుమ్మా యల్లేష్, రెండో వైస్ ఎంపీపీ నాగయ్య, వార్డు సభ్యులు రామారావు, మార్క్, మాజీ సర్పంచ్ బొగ్గరపు రమేష్ పాల్గొన్నారు.

సిఐ రాములునాయక్‌కు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నూతన సీఐ రాములు నాయక్‌ను ఆయన కార్యాలయంలో శనివారం మండల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండ పాలెం మండల టిడిపి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి (మ్యాక్స్), నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, మంత్రునాయక్, సత్యనారాయణ గౌడ్, చిట్యాల వెంగళరెడ్డి, మహేష్‌నాయుడు, వెంకట కోటయ్య, వెంకటసుబ్బయ్య, గాలయ్య పాల్గొన్నారు.

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IP NO : 7/2022
శ్రీపతి కోటయ్య .... పిటీషనరు
వర్సెస్
కోరుకొండ శ్రీను వగైరాలు ... రెస్పాండెంట్స్
R1) కోరుకొండ శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు
R/o పుట్టా బజార్ , దరిశి, ప్రకాశం జిల్లా
R3) ముత్తినీడి కిట్టయ్య తండ్రి పెద్ద యోగయ్య
R/o Opp: గవర్నమెంట్ ఆసుపత్రి, ఆంజనేయ స్వామి గుడి ఎదురు, దర్శి గ్రామం ప్రకాశం జిల్లా
R4) ముత్తినీడి నరసింహారావు తండ్రి రామయ్య
R/o గోర్లగడ్డ, దరిశి గ్రామం, ప్రకాశం జిల్లా
R5) కురంగి వెంకటసుబ్బయ్య తండ్రి నాగ శేషు
R/o గుట్ట మీద పల్లి దేకనకొండ గ్రామం, కురిచేడు మండలం ,ప్రకాశం జిల్లా
R6) కురంగి పెద బుచ్చయ్య తండ్రి చిన్న సుబ్బయ్య
R/o గుట్టమీద పల్లి, దేకనకొండ గ్రామం, కురిచేడు మండలం ,ప్రకాశం జిల్లా
R10) చలమాల మస్తాన్ తండ్రి వెంకట నరసయ్య
R/o గుట్టమీదపల్లి, దేకన కొండ గ్రామం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా
R11) శ్రీపతి కోటయ్య తండ్రి బుడ్డయ్య
R/o గుట్ట మీద పల్లి, దేకనకొండ గ్రామం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా
పై నెంబరు పిటీషన్‌లో, పిటీషనరు పిటీషను పరిహారం కోరుచూ మీపై పైకోర్టులో దివాలా దరఖాస్తు దాఖలు చేసినందున సదరు పిటిషన్ లో మీరు పైకోర్టులో తేదీ 19-02-2024 హాజరై మీ ఆక్షేపణలు తెలుసుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా తేది : 19-02-2024
// కోర్టు వారి ఉత్తర్వులతో //
ఇట్లు
వేరేశి రమణారెడ్డి
పిటిషనరు తరపు అడ్వకేట్
దరశి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441275441.

హైస్కూల్ గోడను తాకుతున్న విద్యుత్ వైరు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని నందనవనం గ్రామం నుంచి పాపిరెడ్డిపల్లె వెళ్లే దారిలో విద్యుత్ లైన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లకు ఆనుకొని ప్రమాదకరంగా మారింది. ఒక మనిషి చేయి ఎత్తితే అందే విధంగా ఉన్న విద్యుత్తు లైనును గ్రామ విద్యుత్ అధికారులు ఆ వైపు చూడకపోగా సరైన పరిష్కారం చూపడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. అయితే ఆ విద్యుత్ లైన్ ఆనుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంది. అక్కడ విద్యార్థులు రాకపోకలు చేస్తుంటారు. నిత్యం జనసంచారం చేస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అనుక్షణం భయపడుతూ తిరగవలసి వస్తోందని రెండు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రమాదం నుంచి విద్యుత్ శాఖ అధికారులు రక్షించాలని కోరారు.

ప్రభుత్వ కార్యక్రమమా? పార్టీ కార్యక్రమమా?

త్రిపురాంతకంలో పార్టీ రంగు పులుముకున్న ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలో శనివారం ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అయితే ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా పార్టీ కార్యక్రమంలా సాగింది. కార్యక్రమం ప్రారంభంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల క్యాంపెయిన్ పాటలతో హోరెత్తించారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంలోనూ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ప్రాధాన్యత తగ్గించారు. పేరుకు చిన్న ఫొటోని ముద్రించి ఏ అధికారం లేని కేవలం ఇన్‌ఛార్జిగా వచ్చిన చంద్రశేఖర్ ఫొటోలను మాత్రం పెద్దవిగా ప్రచురించారు. దీనికి తోడు కార్యక్రమానికి మహిళలు ఎక్కువగా రావడానికి ఇష్ట పడకపోవడంతో సభా వేదిక దగ్గర ఉన్న రిజిస్టర్లలో వచ్చి సంతకాలు పెడితేనే ఆసరా నగదు తమ ఖాతాల్లో జమ అవుతాయి. లేకుంటే జమ కావు అంటూ వివోఏల ద్వారా డ్వాక్రా మహిళలకు బెదిరింపులు జారీ చేశారు. దీంతో గత్యంతరం లేక మిరప కోత రోజు వారి కూలి రూ.400 సైతం వదులుకొని మహిళలు త్రిపురాంతకం రావాల్సివచ్చిందని తెలిపారు. తీరా ఇక్కడకు వచ్చిన తర్వాత మా చేత ఎలాంటి సంతకాలు చేయించుకోలేదని తెలిపారు. ఆసరా చెక్కుల కార్యక్రమం త్రిపురాంతకంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో జరగగా అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అందరూ వైసీపీ నాయకులే పాల్గొన్నారు తప్ప అధికారులెవరూ పాల్గొనలేదు. దీంతో ఇది పార్టీ కార్యక్రమంగా మారింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ సింగారెడ్డి నాగమణి, ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, జడ్పిటిసి మాకం జాన్‌పాల్, సర్పంచ్ పొన్నా వెంకటలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, నాయకులు ఆళ్ల ఆంజనేయరెడ్డి, వైఎస్ఆర్ ఐకెపి ఏసి లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేజీపై కూర్చున్న వైసీపీ నాయకులు

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

తర్లుపాడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. శనివారం తర్లుపాడులోని రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎందరో లబ్ధి పొందారని, అన్ని రంగాల్లో కృషి జరిగిందని అన్నారు. వివక్ష లేని పాలన అందించిన వ్యక్తి సిఎం జగన్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్లు నడికట్లు భాస్కరరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

'అన్నా' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మార్కాపురం

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. శనివారం కుటుంబీకులతో కలిసి మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డితో కలిసి మార్కాపురంలో ఆదివారం సంయుక్త కార్యక్రమం చేపట్టబోతున్నారు.

రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలి

ఆర్‌టిసి డిఎం నరసింహులు

ప్రజాశక్తి-మార్కాపురం

రహదారి భద్రతా ప్రమాణాలు అందరూ పాటించాలని మార్కాపురం ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎన్ నరసింహులు కోరారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మార్కాపురం పట్టణంలో అవగాహన కల్పించేందుకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ నరసింహులు మాట్లాడుతూ ప్రమాదాలు అధికంగా మానవ తప్పిదాలతో జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జీరో స్థాయికి తీసుకువచ్చేందుకు అందరం కృషి చేద్దామని అన్నారు.

వైసిపికి డాక్టర్ 'ఏలూరి' రాజీనామా

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపిలో కొనసాగుతున్న ఎస్ఆర్‌సి ల్యాబ రోటరీ కంపెనీ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ నుంచి పోటీ చేశారు. ఆ తరువాత అదే పార్టీ నుంచి ఎమ్మెల్సీగా కూడా పోటీ చేశారు. మార్కాపురం ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించారు. ఆయన త్వరలో బిజెపిలో చేరుతున్నట్లు తెలిసింది. ఈ పాటికే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో భేటీ అయ్యారు.

విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ చేస్తున్న అట్లూరి రామారావు

విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి

ప్రజాశక్తి-దర్శి: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలంటే ప్రభుత్వంచే గుర్తింపు పొందాలని దర్శి నియోజకవర్గం ఉద్యోగ సంఘం నాయకులు, ఉపాధ్యాయుడు అట్లూరి రామారావు అన్నారు. స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తూర్పు వీరాయపాలెం పాఠశాల ఉపాధ్యాయుడు ఇట్టా వెంకటేశ్వర్లు తల్లి ఇట్టా పిచ్చమ్మ జ్ఞాపకార్థం 70మంది పదో తరగతి విద్యార్థులకు అట్లలు, పెన్నులు, స్కేళ్ళ, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అదే విధంగా దర్శికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, డాక్టర్ మునగా నరసింహారావు సహకారంతో రూ.10 వేల విలువ చేసే మెడికల్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల మాస్టర్ కే వినయ్ అధ్యక్షత వహించగా సంఘ నాయకులు లక్ష్మణ్, నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హబీబుల్లాబేగ్ కృషి అభినందనీయం: జంకె

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో పేదలకు సాయం అందించడంలో హబీబుల్లాబేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ కృషి అభినందనీయమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, జిల్లా వైసిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పెన్షనర్ల భవనంలో పొదిలి తాలూకా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఏ బాదుల్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తనతో పాటు కుమారుడికి కూడా సేవా దృక్పథాన్ని అలవరిచిన హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు కరీముల్లా బేగ్‌ను ఆయన అభినందించారు. పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను అభినందించారు. మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదలకు తానున్నాను అంటూ ప్రతినిత్యం గుర్తుకువచ్చే కరిముల్లాబేగ్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. మానవత సంస్థ ఛైర్మన్ ముప్పవ్వ పార్థసారథి, ఎస్‌వికెపి కళాశాల కరస్పాండెంట్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు(జీసి), ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం తారావాణి మాట్లాడుతూ పేదల సేవకు ఆర్థిక సమస్య అడ్డుకాదని, చేయాలనే పట్టుదల ఉన్న కరిముల్లాబేగ్ అభినందనీయుడని అన్నారు. ఈ సందర్భంగా హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, ఇతర దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిజిబి మేనేజర్ సునీల్ గుప్తా, విశ్రాంత డిప్యూటీ డిఈఓ బి లక్ష్మయ్య, పద్మావతి, సంఘం నాయకులు ఆనికాళ్ల వీరారెడ్డి, దానమ్మ, డిఎల్ నరసింహం, బార్ అసోసియేషన్ సభ్యులు షేక్ షబ్బీర్, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

దళిత కాలనీపై అధికారుల వివక్ష?

అంధకారంలో మగ్గుతున్న కాలనీవాసులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

దళిత కాలనీలో వీధిలైట్లు వెలిగించకుండా అంధకారంలో దళితులను ఉంచడం ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు తగునా అని బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు ప్రశ్నించారు. మండలంలోని ఆర్ లక్ష్మీపురం ఎస్సీ కాలనీని శుక్రవారం రాత్రి ప్రజా సమస్యల పరిశీలన కార్యక్రమంలో అంకారావు పాల్గొన్నారు. కాలనీ వాసులను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంకారావు మాట్లాడుతూ దళిత కాలనీపై అధికారపార్టీ నాయకులు, అధికారులు కక్ష పెంచుకొని గతంలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని గత రెండున్నర సంవత్సరాల నుంచి కాలనీలో విద్యుత్తు వీధిలైట్లు వెలిగించకుండా వివక్ష చూపటం మంచి పద్ధతి కాదని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు కలుగజేసుకొని వెంటనే వీధిలైట్లు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, నాయకులు వివరం గోవిందయ్య ఎస్సీ సెల్ మండలం అధ్యక్షులు గోపికృష్ణ, కందుల రామారావు, శ్రీనివాసరావు, యోగియ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అంధకారంలో లక్ష్మీపురం దళిత కాలనీ

పొదిలి ఎస్ఐగా కోటయ్య

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి ఎస్ఐగా జి కోటయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న వెంకట సైదులు ఇటీవల ఒంగోలు వీఆర్‌కు బదిలీ అయ్యారు. అటునుంచి ఆయనను

పెద్దారవీడు ఎస్ఐగా నియమించారు. ఆయన స్థానంలో ఎర్రగొండ పాలెం ఎస్ఐగా పని చేస్తున్న జి కోటయ్యను నియమించారు. ఆయన స్థానిక సిఐ డిమల్లికార్జునరావును కలిసి రిపోర్టు చేశారు.

నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-మార్కాపురం

జవహర్ నవోదయ విద్యాలయంలో తొమ్మిది, ఇంటర్ తరగతుల ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పరీక్ష నిర్వహించారు. స్థానికంగా నాలుగు కేంద్రాల్లో విద్యార్థుల పరీక్షలు నిర్వహించారు. జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో 288 మంది విద్యార్థులు పరీక్ష రాసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖరరెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాలను జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ప్రసన్నకుమార్ తనిఖీ చేశారు. అబ్జర్వర్‌గా సురేష్, జోసఫ్‌లు విధులు నిర్వహించారు.

'బెల్లంకొండ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పొదిలి

ఒంగోలులోని క్విస్ (క్విస్) విద్యాసంస్థలు ఈ నెల 7,8,9 తేదీలలో నిర్వహించిన క్విస్ ఫెస్ట్-2024లో బెల్లంకొండ(బిట్స్) ఫార్మసీ విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని గెలుపొంది బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా కె కిషోర్ క్యారమ్స్‌లో ప్రథమ స్థానం, పోస్టర్ ప్రెజెంటేషన్‌లో కల్యాణి, సుస్మిత ద్వితీయ స్థానం సాధించారు. బహుమతులను సాధించిన అందరు విద్యార్థులను శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో బెల్లంకొండ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ బెల్లంకొండ విజయలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, బిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అసోసియేట్ ప్రొఫెసర్ ఝాన్సీప్రియ, అధ్యాపకులు మెహ్రాజ్, కుమారి హమీద, దాసులయ్య, అబ్దుల్లా, ఎస్ దిబ్బారెడ్డి, సుబ్బారావు, రఫీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలక్ష్మి ట్రేడర్స్ యజమానికి మాతృవియోగం

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కందుల

ప్రజాశక్తి-పొదిలి

పట్టణంలోని ప్రముఖ కాంట్రాక్టర్, ఆదిలక్ష్మి గ్రూప్ కంపెనీల అధినేత సానికొమ్ము హరనాథరెడ్డికి మాతృ వియోగం కలిగింది. వారి తల్లి సానికొమ్ము సుబ్బమ్మ(65) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బ్యాంకు కాలనీలోని వారి నివాసానికి వచ్చి సుబ్బమ్మ భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కందుల వెంట కొనకనమిట్ల మండల టిడిపి మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి పలువురు పుర ప్రముఖులు పాల్గొని సుబ్బమ్మ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

నివాళి అర్పిస్తున్న కందుల నారాయణరెడ్డి

'అన్నా'ను కలిసిన పొదిలి నాయకులు

ప్రజాశక్తి-పొదిలి: ఇటీవల మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా నియమితులైన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును శనివారం పొదిలికి చెందిన నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. పొదిలికి చెందిన కాంట్రాక్టర్ తాత సత్యనారాయణ (సత్యం), ఆర్యవైశ్య సంఘం నాయకులు భూమా రమేష్, కొత్తూరి శ్రీనులు మార్కాపురంలోని అన్నా రాంబాబు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న శాలెం రాజు

గ్రేస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పాస్టర్ వేమూరి కిషోర్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజ్ అతని ఇంటికి వెళ్లి మృత దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మట్టి ఖర్చులు నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన నాగరాజు

అంతర్జాతీయ షాట్‌పుట్‌కు ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

ఎస్బీ విభాగంలో పనిచేస్తున్న సిహెచ్ నాగరాజు జాతీయస్థాయి షాట్ పుట్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన 5వ నేషనల్ మాస్టర్స్ అత్లెంటిక్ చాంపియన్‌షిప్ జాతీయ స్థాయి షాట్ పుట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 2వ స్థానాన్ని దక్కించుకున్నారు. ఆస్ట్రేలియాలో జరగబోవు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా అతనిని ఉన్నత అధికారులు, తోటి సిబ్బంది అభినందించారు.

గుడ్ హ్యాండ్ రైటర్‌తో ఉపాధ్యాయులు

చేతిరాతపై శిక్షణ

ప్రజాశక్తి -భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ సారథ్యంలో ముచ్చటైన చేతిరాతపై ఒకరోజు శిక్షణ శనివారం నిర్వహించారు. గుడ్ హ్యాండ్ రైటింగ్‌లో అనుభవజ్ఞులైన ఉప్పల రామ్మోహన్‌రావు ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. భట్టిప్రోలుతో పాటు వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు. ఎంఈఓ నీలం దేవరాజు ప్రారంభించారు. ఆణిముత్యాలు లాంటి అక్షరాలను రూపుదిద్దటంలో రామ్మోహనరావు నిష్ణాతులని ఎంఈఓ కొనియాడారు. మంచి హ్యాండ్ రైటింగ్ కలిగి ఉండటం విద్యార్థులకు అనేక విధాలుగా దోహద పడుతుందని అన్నారు. శిక్షణను పాఠశాల హెచ్‌ఎం మాచర్ల మోహన్ రావు పర్యవేక్షించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు శిక్షణ పొందే వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

నేడు హేతువాద అధ్యయన తరగతులు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ 33వ వార్షికోత్సవం సందర్భంగా హేతువాద - మానవవాద అధ్యయన తరగతులు ఆదివారం జరుగుతాయని సెంటర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ, కరి హరిబాబు తెలిపారు. వార్షికోత్సవ బహిరంగ సభ, విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఫాసిజం - మానవవాదం అంశంపై షేక్ బాబు, సెక్యులరిజం - ప్రజాస్వామ్యం, సందేహాలు - సమాధానాలు, నిత్యజీవితంలో హేతువాదం, మానవ వాదాలు, విద్య: అనుభవాలు - భావాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు.

వైసీపీతోనే అందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి - చీరాల

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ఈపురు పాలెం బాలుర ఉన్నత పాఠశాల మైందనాంలో వైఎస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణ మూర్తి, వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా 4వ విడత 1565 సంఘాలకు రు.13.69కోట్లు జమ చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, వెంకటేష్ బాబును ఎంఎల్ఎగా గెలిపించుకొని వైసీపీ జెండా ఎగుర వేయాలని అన్నారు. ఎపిఎం సుబ్బారావు అధ్యక్షతన

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ మూర్తి

జరిగిన సభలో చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, మల్లెల లలిత రాజశేఖర్, బండారు శివపార్వతి, నల్లబోతుల రాజ్ కుమార్, బుర్ల సాంబశివరావు, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, బిట్రా శ్రీనివాసరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళీకృష్ణ, పృధ్వి, విఒలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సిఎం చేయటమే లక్ష్యం

◆ ఎన్నికలకు వైసిపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి ◆ ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపు

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి సిఎంగా చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. స్థానిక పెద్దింటమ్మ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన మండలంలోని బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బాపట్ల నుంచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించడంతోపాటు జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంని చేయాలని కోరారు. సర్వేల్లో 68శాతం ఓటర్ల అభిమానంతో తను ముందంజలో ఉన్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

కార్యక్రమంలో సినీ రచయిత కోన వెంకట్, ఎంపీపీ యారం వనజ, వైసిపి మండల కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు, ఎఎంసి చైర్మన్ సీతారామరెడ్డి పాల్గొన్నారు.

'శంఖారావం'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపిని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ తలపెట్టనున్న శంఖారావంను విజయవంతం చేయాలని బాపట్ల పార్లమెంట్ టిడిపి నాయకులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. సూర్యలంక రహదారిలోని ఓ ప్రైవేట్ భవనంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన శంఖారావం పూరించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజ నాలు, సంక్షేమం కోసం టిడిపిని అధికారంలోకి తీసుకురా వాలని అన్నారు. యువగళం జరిగిన నియోజకవర్గాల్లో శంఖారావం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు, లోకేష్, జన సేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసి తన అభిప్రాయాలను వెల్లడించానని అన్నారు. త్వరలోనే టిడిపి అధిష్టానం

ఎన్నికల శంఖారావం పూరిస్తున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు

నుండి బాపట్ల ఎంపీ స్థానం అభ్యర్థి ప్రకటనపై ఒక స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడిస్తారని అన్నారు. తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినా, ఇవ్వకపోయినా టిడిపి గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

ప్రజాశక్తి - బాపట్ల

ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించటం అభినందనీయమని శాసనమండలి మాజీ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. స్థానిక కాపు కళ్యాణ మడపంలో యశోద హాస్పిటల్స్, లైఫ్ హాస్పిటల్ సౌజన్యంతో అవంతి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మెండు అవంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో 250మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఉచితంగా గుండె పరీక్షలు, ఎకో, ఈసిజి, ఎముకల పరీక్షలు, రక్త పరీక్షలు చేశారు. శిబిరంలో అధిక శాతం చెవి, ముక్కు, గొంతు, గుండె, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ సమస్యలకు వైద్య సేవలు

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సతీష్ ప్రభాకర్

అందించినట్లు డాక్టర్ అవంతి తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ గోపికృష్ణ, కార్డియాలజీ వైద్యులు వెంకటేశ్వర్లు, ఎముకల వైద్యులు శ్రీనివాసరెడ్డి, రేవంత్ ఆకురాతి, వినోద్, అనురాధ, చాతుర్య, రమేష్, కోటేశ్వరి, సంజయ్, సాయి, ఎస్తేర్, వసంత్, సురేఖ పాల్గొన్నారు.

క్రికెట్‌లో చీరాల న్యాయవాదుల జట్టు విజయం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ శనివారం నిర్వహించారు. ఈ మ్యాచ్లో చీరాల జట్టు విన్నర్‌గా, పర్చూరు జట్టు రన్నర్స్ గెలుపొందారు. కార్యక్రమంలో చీరాల, పర్చూరు కోర్టుల్లో పనిచేస్తున్న న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఆటలు వృత్తిలో ఒత్తిడిని తగ్గిస్తాయని న్యాయమూర్తులు అన్నారు. విజేతలైన క్రీడాకారులను అభినందించారు.

గెలుపొందిన చీరాల జట్టు న్యాయసిబ్బంది

రైతు నాయకులతో మాట్లాడుతున్న ఆనందబాబు

రైతులకు బకాయి పడ్డ జగన్

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం మోదుకూరు గ్రామంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు రైతులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పంట రుణాలపై 0 వడ్డీ, పంటల బీమా, దెబ్బతిన్న పంటల నష్టపరిహారం, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందాల్సిన అనేక రకాల సౌకర్యాలు రైతులకు అందించకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడు బటన్ నొక్కుతాడాని రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ పాలనలో ఏనాడు రైతులు ఇబ్బందులు పడిన దాఖలాలు లేవని అన్నారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి నిలువన రైతులను మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో మోదుకూరు, చుండూరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయి చంద్రికను అభినందిస్తున్న యాజమాన్యం

జాతీయ స్థాయితో ద్వితీయ బహుమతి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక డిసిఆర్ఎం ఫార్మశి కళాశాల్లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి సాయి చంద్రికకు క్విస్ కళాశాల నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ వేణు, డైరెక్టర్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

బహుమతులు అందజేస్తున్న పశు వైద్యులు

ఆడ దూడలను రక్షించండి

ప్రజాశక్తి - పంగులూరు

కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలురకం జాతి ఆడ దూడలను సంరక్షిస్తే అవి పాడి గేదెలుగా నాలుగు సంవత్సరాల్లో తయారయ్యి రైతులకు మంచి లాభాలు ఇస్తాయని జిల్లా పశుగణాభివృద్ధి శాఖ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ కాలేషా అన్నారు. రామకూరులో కృత్రిమ గర్భాధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ కాలేషా మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలురకం జాతి ఆడ దూడల ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక పశు వైద్య శస్త్ర చికిత్స అధికారి డాక్టర్ ఎం మురళీకృష్ణ, డిఎల్డిఏ పశు వైద్యాధికారి డాక్టర్ కృపారావు, గోపాల మిత్రులు బాజీ బాబు, వెంకట్రావు ,శ్యాం బాబు పాల్గొన్నారు.

కొత్తపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని కొత్తపాలెంలో గాయత్రి అమ్మవారి మందిరంలో ప్రతి నెలా మాసశివ రాత్రి సందర్భంగా శివనామ ఏకాహం నిర్భహిస్తున్నట్లు గాయత్రి శక్తి పీఠం నిర్వాహకులు తెలిపారు. 24 నెలల పాటు జరిగే కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్త సమాజం హాజరయ్యారు. అనంతరం 2వరోజు శనివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో చెరుకూరు, భూసాయపాలెం, కొత్తపాలెం, నూతలపాడు, నరసాయపాలెం, పోతుకట్ల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
ఆదివారం 11 ఫిబ్రవరి 2024

ఖాళీ బిందెలతో చెంచు మహిళలు

నీటి కోసం చెంచుల పాట్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్లలో నీటి కోసం చెంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అది నల్లమల అటవీ ప్రాంతం కావడంతో కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. దీంతో 2016-17లో మంచి నీరు, లైట్ల కోసం సుమారు రూ. మూడు కోట్లతో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పాలుట్లలోని చెంచుగూడెం వరకు ఎనిమిది డీప్‌బోర్లు ఏర్పాటు చేసి ట్యాంకులు నిర్మించారు. సోలార్ సిస్టం ద్వారా నీటిని చెంచు గిరిజనులకు అందించారు. అయితే ఏడాది నుంచి నాలుగు సోలార్ సిస్టంతో నడిచే డీప్‌బోర్లు మరమ్మతులకు గురయ్యాయి. అరకొరగా వచ్చే మిగతా నాలుగు బోర్లపై 350 చెంచు కుటుంబాలు ఆధారపడాల్సి వచ్చింది. గత్యంతరం లేక కొందరు చెలమల్లో నీటిని తెచ్చుకొని వాడుకుంటున్నారు. వీటి ద్వారా మలేరియా, క్షయ, చర్మవ్యాధులు, అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. అయినా వాడుకోక తప్పడం లేదని చెంచులు వాపోయారు. ఐటిడిఎ అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన నాలుగు సోలార్ సిస్టం డీప్ బోర్లను బాగు చేయించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని చెంచులు కోరుతున్నారు.

మోడీ పాలనలో 'ఐసిడిఎస్' నిర్వీర్యం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనలో ఐసిడిఎస్ నిర్వీర్యం అవుతోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ప్రకాశం జిల్లా కార్యకర్తల అవగాహన సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలోని గర్భిణులకు, తల్లుల్లో రక్తహీనత, శిశు మరణాలను తగ్గించేందుకు పౌష్టికాహారం అందించే పనిలో ఐసిడిఎస్‌లోని అంగన్‌వాడీలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. పనికి తగ్గ కనీస వేతనం కోసం, తమ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు 42 రోజుల పాటు సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేవరకు పోరాటం చేసిన ఘనత అంగన్‌వాడీలకు దక్కిందన్నారు. సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాట తప్పితే మరింత స్ఫూర్తితో ఐక్యంగా పోరాటం చేసేందుకు అంగన్‌వాడీలు సిద్ధంగా ఉండాలని కోరారు. శిశు మరణాలను తగ్గించేందుకు పనిచేస్తున్న ఐసిడిఎస్ పథకానికి మోడీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా, ఉన్న నిధులను తగ్గిస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్లో నిధులు పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సైతం కార్మికులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా.. ప్రభుత్వాలు అమలు చేయకుండా తీర్పును తొక్కి పెట్టడాన్ని ఆయన విమర్శించారు. అవగాహన తరగతుల్లో భాగంగా మొదటిరోజు కేంద్ర, రాష్ట్ర ఆర్థిక విధానాలు-అంగన్‌వాడీలపై ప్రభావం' అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సుకు ప్రిన్సిపల్‌గా మున్నా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ, పట్టణ కార్యదర్శి పి రూబెన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమాదేవి, వై సుబ్బమ్మ, మల్లేశ్వరి, వి నాగమణి, బి ఆదిలక్ష్మి, ప్రభావతి, లలిత, లక్ష్మీదేవి, వెంకటరత్నం, భారతి, అరుణకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాలనాగయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి రాజు, జె నాగరాజు, జి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో మాట్లాడుతున్న సిఐటియు నేత రమేష్

కనిగిరి: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు నిరాటంకంగా కొనసాగించిన ఉద్యమం పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిసి కేశవరావు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కల్పన అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో కుమారి అధ్యక్షతన అంగన్‌వాడీల జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జరిగాయి. ప్రైవేటీకరణ విధానాలు ఉద్యోగులు కార్మికులపై ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా వ్యవహరించినా, ఉద్యమాన్ని నీరుగార్చేలా వ్యవహరించిన పట్టించుకోకుండా పోరాట పటిమను చాటి ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడారన్నారు. సమస్యలు ఏవైనా పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని నిరూపించారన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాయళ్ళ మాలకొండయ్య, మహాలక్ష్మి, రాధ, సీత, రజని, రామసుబ్బులు, ఎల్లమ్మ, మహిళా సంఘం నాయకులు ప్రసన్న, బషీరా పాల్గొన్నారు.

కనిగిరిలో మాట్లాడుతున్న పిసి కేశవరావు

వైసిపి నాయకులతో కుందురు కృష్ణ మోహన్‌రెడ్డి

నాయకులను కలిసిన కృష్ణ మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

వైసిపి గిద్దలూరు ఇన్‌ఛార్జి కుందురు నాగార్జునరెడ్డి తమ్ముడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలలో శనివారం పర్యటించి పలువురు వైసిపి నాయకులతో కలిసి రాజకీయ స్థితిగతులపై ముచ్చటించినట్లు నియోజకవర్గ వైసిపి కన్వీనర్ యర్రం వెంకటరామిరెడ్డి తెలియజేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కుందురు నాగార్జునరెడ్డిని గిద్దలూరు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కృష్ణమోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాంపెయిన్‌లో పాల్గొన్న డాక్టర్ ఆయేషా

ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలంలోని హనుమంతపురం గ్రామ పంచాయతీలోని సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సేవల క్యాంపెయిన్‌ను శనివారం నిర్వహించారు. క్యాంపెయిన్‌లో అన్ని రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహిస్తున్నారని, అవసరమైన మందులు అందజేస్తున్నారని డాక్టర్ షేక్ ఆయేషా అన్నారు. ఈ క్యాంపెయిన్‌లో కనిగిరి డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కత్తి తిరుపాలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి అరాచకాలపై లోకేశ్ శంఖారావం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగన్మోహన్‌రెడ్డి వైసిపి నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం పూరించారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం యర్రగొండ పాలెంలోని టిడిపి కార్యాలయంలో ఎరిక్షన్‌బాబు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నట్లు తెలిపారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారన్నారు. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారని తెలిపారు. బాబు హామీ-భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని అన్నారు. వైసిపి నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. శంఖారావాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటకోటయ్య, కంచర్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

కనిగిరి: యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ అకృత్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్లో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టిందన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారన్నారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, ఈదర రవికుమార్, కాసుల శ్రీరాములు యాదవ్, తమ్మనేని వెంకటరెడ్డి, బుల్లా బాలబాబు, షేక్ అహ్మద్, ఆచాల రవి, పెన్నా వెంకటేశ్వర్లు, గుడిపాటి ఖాదర్, ములే బ్రహ్మారెడ్డి, రిజ్వాన్, మణికంఠ, ఏనుగు శ్రీనివాసులు, నంబుల కొండయ్య, సుభాని, చెన్నయ్య, ఇలియాజ్, మున్న, హాజరత్, షరీఫ్, అంజి, కరణం అరుణ, వాజీదా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు: జగన్ మోహన్‌రెడ్డి, వైసిపి నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాదమే శంఖారావం అని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. శంఖారావంతో పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువవుతారని అశోక్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

సంతనూతలపాడు: ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు మాట్లాడారు. జగన్‌రెడ్డి, వైసిపి నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. శంఖారావం ద్వారా బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని చెప్పారు. యువగళం పాదయాత్ర ఉత్తరాంధ్రలో కొనసాగించకుండా జగన్ సర్కారు ఎన్నో అడ్డంకులు సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నారా లోకేష్‌తో కార్యకర్తలు తమ అభిప్రాయాలను నేరుగా పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్‌బాబు, నల్లూరి గోపి పాల్గొన్నారు.

కనిగిరిలో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

సంతనూతలపాడులో మాట్లాడుతున్న మద్దినేని హరిబాబు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పోటీలకు వైపాలెం విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ఆర్ శివకుమార్ నాయక్, బి రామస్వామి నాయక్, బి తేజనాయక్, నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ పోటీలలో జాతీయ స్థాయి అండర్-16 విభాగంలో సెలెక్ట్ అయినట్లు కోచ్ డి రాజు నాయక్ శనివారం తెలిపారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో అహ్మదాబాద్, గుజరాత్‌లలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుస్ సలాం ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ దయాకర్, పిడి బ్రహ్మ నాయక్ అభినందించారు.

విద్యార్థులకు వృత్తి కోర్సులలో శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆటో మొబైల్స్ వాహనాలు, ట్రేడ్ రంగంపై శిక్షణ కల్పిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఒకేషనల్ కోర్స్ ఉపాధ్యాయుడు రామాంజనేయులు, కార్తీక్, విద్య కమిటీ చైర్మన్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఆసక్తిగల విద్యార్థులు ఆయా కోర్సులలో చేరి శిక్షణ పొందాలని చెప్పారు. ఈ మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భట్టిప్రోలులో ఈవీఎంల ఏర్పాటు సరైనదేనా.?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికారులు అప్రమత్తం అవుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈపాటికే రెవెన్యూ అధికారులు అధీనంలో పోలింగ్ బూతులు ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు ఈవీఎంలు కూడా నియోజకవర్గ స్థాయిలో అందుబాటు లోకి తెస్తున్నారు. వేమూరు నియోజకవర్గంలో ఐదు మండల కేంద్రాలు ఉన్నాయి. దీనిలో వేమూరు నియోజక వర్గ కేంద్రం. అందరికీ అందుబాటులో ఉంటుంది. గతంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈవీఎం బాక్సులను తెనాలిలో భద్రపరిచేవారు. దీనిలో తెనాలి, వేమూరు నియోజక వర్గాలకు సంబంధించి వీఎస్ఆర్ అండ్ ఎన్‌విర్ కళాశాల్లో భద్రపరుస్తూ ఉండేవారు. దీనిని జిల్లాల పునర్విభజన అనంతరం నియోజకవర్గ కేంద్రం వేమూరులో ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ అందుకు భిన్నంగా భట్టిప్రోలులోని టిఎం రావు ఉన్నత పాఠశాల లేక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గాని ఈవీఎం బాక్స్ లను భద్రపర చాలనే దృక్పథంతో జిల్లా అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.

భట్టిప్రోలు టీఎం రావు ఉన్నత పాఠశాల

వేమూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో భట్టిప్రోలు మండలంలో ఈవీఎం బాక్సులను ఇక్కడ భద్రపరిస్తే మిగిలిన మండలాలకు తరలించేందుకు అధిక ప్రయాస పడే అవకాశం ఉంది. అంతేకాక అమృతలూరు, చుండూరు మండలాలకు కూడా చివరి మండలమైన భట్టిప్రోలు నుండే తరలించాల్సి ఉంటుంది. ఈవీఎం బాక్సుల పనితీరు, వాటి మెకానిజం, రిపేరు వంటి ప్రతిదీ సంబంధిత అధికారులు చేపట్టాల్సి ఉంటుంది. నియోజకవర్గ కేంద్రం వేమూరు ఉండగా భట్టిప్రోలులో వీటిని భద్రపరచడం పట్ల అధికారులకు, ప్రభుత్వానికి కొంతమేర పని ఒత్తిడి కూడా కలిగే అవకాశం లేకపోలేదు. వీటన్నిటి దృష్ట్యా ఈవీఎం బాక్సులను నియోజకవర్గ కేంద్రం వేమూరు లేదా దాని సమీప మండలాల్లో భద్రపరిస్తే నియోజకవర్గ స్థాయిలో అందరికీ అందుబాటులో ఉండటమే కాక అన్ని విధాలా శ్రేయస్కరమని వివిధ పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు చెబుతున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు పునః పరిశీలన చేపట్టి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుచున్నారు. ఇదిలావుండగా భాద్యతలు చేపట్టిన నాలుగు రోజులకే తహశీల్దారు బదలి కావడం ఈవీఎం బాక్సుల ఏర్పాటు కారణంగా వినిపిస్తోంది. బాక్సులు ఏర్పాటు చేస్తే వచ్చిపోయే అధికారులకు తగిన సౌకర్యాలు, ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, దీనికి తోడు పని ఒత్తిడి కూడా పెరుగుతుందనే భావనతో మూడు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన సుభద్ర బల్లికురవ మండలానికి బదిలీ చేయించుకున్నట్లు సంబంధిత అధికారుల నుండి వినిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈవీఎం బాక్సుల ఏర్పాటుపై జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్రీడాకారునికి 'దగ్గుమళ్ల' ఆపన్న హస్తం

ప్రజాశక్తి - చీరాల

అగ్రిమెంట్ అందిస్తున్న దగ్గుమళ్ళ

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం అందుకున్న క్రీడాకారుడు దేవర కొండ ప్రేమసాగర్‌కు అరుదైన అవకాశం దక్కింది. రాధే గ్రూప్ కనస్ట్రక్షన్స్ ఆపన్న హస్తం అందించారు. గ్రూప్ చైర్మన్ దగ్గు మళ్ల ప్రసాదరావు, మేనేజింగ్ డైరెక్టర్ రాధే క్రీడాకారుడు ప్రేమసాగర్‌కు ఐదేళ్లపాటు స్పాన్సర్ షిప్ అందిస్తు అగ్రిమెంట్ చేసుకున్నట్లు ప్రేమసాగర్ తండ్రి ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్పోర్ట్స్ పరికరాల కొనుగోలు, ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలు, విదేశాల్లో జరిగే పోటీల్లో పాల్గొనేం దుకు ప్రయాణ, భోజన, వసతి ఖర్చులు ఏడాదికి రూ.5 లక్షల చొప్పున ఐదేళ్లకు రూ.30లక్షల వరకు ఖర్చు చేయను న్నట్లు చెప్పారు. కోస్తా గిరిజన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ దేవరకొండ ప్రవీణ్ కుమార్, సెక్రటరి మల్లి అజయ్ బాబు, ప్రొఫెసర్ మల్లి భాస్కర్, రైల్వే మల్లి భాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న అనగాని శివప్రసాద్

పేటేరులో 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పేటేరు గ్రామంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షఉరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని అనగాని శివప్రసాద్ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన షఉరిటీ బాండ్లను పంపిణీ చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, మన భవిష్యత్తు బాగుపడాలన్న వచ్చే ఎన్నికల్లో సిఎంగా చంద్రబాబు, ఎంఎల్ఏగా అనగానిని గెలిపించుకోవాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనేక సుష్ట వాగ్దానాలు చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రజలను నమ్మించి ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని లూటి చేశారని అన్నారు. ఇలాంటి దగా ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన సమన్వయంతో గెలుపు ఖాయం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, దేవగిరి శంకర్, చందోలు ప్రసాద్ పాల్గొన్నారు.

నేతాజీ సమితి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - చీరాల

సమాజ సేవలో యువత ముందు ఉండాలని నేతాజీ సేవా సమితి సేవలు స్ఫూర్తి దాయకమని కౌన్సిలర్ గోలి జగదీష్ అన్నారు. ప్రతి నెల 2వ శనివారం సమితి ఆధ్వర్యంలో జరిగే అల్పాహార పంపిణీలో ఆయన పేదలకు అల్పాహార పంపిణీ చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పవని భాను చంద్రమూర్తి, గంగవరపు ప్రసాద్, సంకా చంద్ర మౌళి, వెంకటేశ్వరరావు, గురువర ప్రసాదరావు, కనపర్తి రామారావు, సురేష్ పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ భవనం వద్ద ఉచిత కంటి వైద్య శిఖరం ఆదివారం జరుగుతుందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కరణం హనుమంతరావు, షేక్ కాలేషావలి తెలిపారు. గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు శిబిరంలో పరీక్షలు చేస్తారని తెలిపారు. శుక్లంల ఆపరేషన్ ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. కళ్ళజోళ్ళు కూడా ఇస్తామని తెలిపారు.

చాగంటి దంపతులకు సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని న్యూ స్టేట్ బ్యాంకు కాలనీ వాసులైనా ప్రముఖ యోగ గురువు చాగంటి శేషారెడ్డి ధర్మపత్ని అంజమ్మ జన్మదిన సందర్భంగా యోగ శిస్యులు అందరూ అంజమ్మచే కేక్ కట్చేసి వారికీ నూతన వస్త్రాలు, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా శేషారెడ్డి మాట్లాడుతూ సమాజానికి ప్రతి మనిషి తోటి వారికీ చేతనైనంత సహాయం చెయ్యటం తమ కనీస భాద్యతగా పరిగణించిన రోజు అందరూ సంతోషంతో ఉంటారని తెపారు. మన్నెం త్రిమూర్తిలు మాట్లాడుతూ ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక శ్రీ మూర్తి సహకారం ఉంటుందన్న పదానికి అంజమ్మ నిదర్శనమని అన్నారు. చుండూరి మురళి సుధాకర్ మాట్లడుతూ గత 20ఏళ్లుగా శేషారెడ్డి దంపతులు చేస్తున్న యోగ సేవలను కొనియాడారు. వేద ఫార్మసీ కళాశాల డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ శేషారెడ్డి దంపతులు ఇద్దరికి

యోగా గురువు శేషారెడ్డి, అంజమ్మ దంపతులకు సన్మానం

ఆరోగ్యం, ఆనందంతో కూడిన జీవితాన్ని ఇచ్చుటలో చూపిన సహకారాన్ని మరచిపోలేమని అన్నారు. అమెరికా నుండి వచ్చిన కుమారుడు వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి మిలిటరీలో వున్నప్పుడు తమని పెంచటంలో చూపిన మమకారాన్ని, బాధ్యతని జీవితంలో మరవలేమని అన్నారు. అత్తులూరు రమేష్, ఆలూరు వెంకట్రావు, ముంగమూరు సుబ్బారావు, గార్లపాటి ఆదినారాయణ, శేషారావు, మారుతీ, రమేష్, అంజిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వరికూటి అశోక్ బాబు

ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక రథం సెంటర్లో ప్రభుత్వ అమలు చేస్తున్న 4వ విడత ఆసరా చెక్కుల పంపిణీలో వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోకబాబు, లక్ష్మి మాట్లాడారు. మండలానికి మంజూరైన రూ.8.12కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. సభకు ఎపిఎం శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. అశోక్ బాబు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ పేరుతో ఆసరా ప్రవేశపెట్టి ఇప్పటికి 4విడతలుగా మహిళలు తీసుకున్నారని అన్నారు. రుణాలను జమ చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా అమలు చేయడమే కాక పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి పాలన చేస్తున్నట్లు చెప్పారు. మరో మారు ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ భాస్కరి, సర్పంచ్ దారా రవికిరణ్మయి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు ద్రాక్షవళి, మండల సమైక్య అధ్యక్షురాలు కర్ర స్వరాజ్యలక్ష్మి, సీసీలు రజిని, హానోకు, సాంబయ్య, మండల ఉపాధ్యక్షులు పిచ్చయ్యశాస్త్రి, కౌతరపు పద్మావతి, మల్లొలు ఉషారాణి పాల్గొన్నారు.

రఘుపతి అవినీతి ఎండగడతాం

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

ప్రజాశక్తి - బాపట్ల

అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతిని ఓడించడమే లక్ష్యంగా వచ్చే ఎన్నికల్లో పొత్తులో భాగంగా బాపట్లలో ఉమ్మడి అభ్యర్ధి గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో బాపట్లను కాపాడుకోవాలంటే అవినీతితో పరాకాష్టకు చేరిన కోన రఘుపతిని ఓడించక తప్పదని అన్నారు. కోనకు సీటు కేటాయిస్తే ఓడించి తీరుతానన్నారు. కోన చేసిన అభివృద్ధిపై చర్చకు రాగలరాని సవాల్ విసిరారు. నాలుగు రోడ్లు వేసి అభివృద్ధి చేశాననడం ఏంటని ప్రశ్నించారు. దుప్పట్ల పంపిణీతో తిరిగి ప్రజలకు ముసుగు వేసే పనులు చేస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులతో గంజాయి

మాట్లాడుతున్న అన్నం సతీష్ ప్రభాకర్

వ్యాపారం చేయిస్తున్నారని ఆరోపించారు. దీంతో గొడవలు పెరిగి యువకుల హత్యలకు దారి తీస్తుందని అన్నారు. గంజాయి నిర్మూలనపై పోలీసులతో సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవని అన్నారు. మున్సిపాల్టీలో చరిత్రలో ఫిబ్రవరి నెల్లో రెండు రోజులకు ఒకసారి కుళాయి నీరు ఇచ్చిన పరిస్థితి ఎప్పుడు లేదన్నారు. కేవలం కోన రఘుపతి హయాంలోనే ఇలా జరిగుతుందని అన్నారు. చెరువు కోనకు ఓటమి ఖాయమని అన్నారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ తాడివలస దేవరాజు

అన్ని వర్గాలకు అండగా..

ప్రజాశక్తి - అద్దంకి

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పడుతున్న అనేక బాధలు, పెరిగిన ధరలతో, భద్రత లేక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి, ఉద్యోగాలు లేక యువత పడుతున్న బాధలు, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, ఇతర వర్గాలపై సాగిస్తున్న దారుణాలకు గట్టి సమాధానం చెప్పే విధంగా అన్ని వర్గాలకు అండగా నిలిచేలా టిడిపి యువనేత లోకేశ్ శంఖారావం పూరించారని ఎంఎల్ఏ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. లోకేష్ 'శంఖారావం' ద్వారా టీడీపీ – జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టబోయే కార్యక్రమాలతో పాటు నేతలు, కార్యకర్తలకు పార్టీ ఏ విధంగా అండగా ఉంటుందో వివరిస్తామని అన్నారు.

అక్రమ పట్టాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి - వేటపాలెం

సిలోన్ కాలనీ స్థలాలకు పెద్ద మొత్తంలో డబ్బులు పుచ్చుకొని అక్రమంగా పట్టాలిచ్చిన రిటైర్డ్ తహశీల్దారు అశోక్ వర్ధన్‌పై చర్య తీసుకోవాలని, విషయం అంతా తెలిసి పలుమార్లు సిలోన్ కాలనీవాసులు ఎమ్మెల్యే బలరామ కృష్ణమూర్తి, ఇన్చార్జి వెంకటేష్‌కు విన్నవించుకున్నప్పటికీ పరిష్కారం చేయలేదని సిలోన్ కాలనీ గౌరవాధ్యక్షులు పి కొండయ్య ఆరోపించారు. వేటపాలెంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాలనీలో 27మంది అక్రమంగా ఉంటున్నారని వారికే పట్టాలిచ్చారని అన్నారు. ప్రజా ప్రతినిధులే మోసానికి పూనుకోవడం దురదృష్టకరమని అన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కనీసం సువర్ణమాల మృతి చెందిన విషయమైనా గుర్తు రాలేదని ప్రశ్నించారు. సత్తి వేలు, వినోదు, శివనాడియన్, కర్ణ, ఫిలిప్పు పాల్గొన్నారు.

ఆటలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థుల మానసిక వికాసానికి, ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయని డిస్ట్రిక్ట్ పవర్ లిఫ్టింగ్ అండ్ టెన్నిస్ క్వాయిడ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ దేవరాజు తాడివలస అన్నారు. స్థానిక ఆల్టస్ ఇంటర్నేషనల్ స్కూల్లో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ శనివారం నిర్వహించారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు మెడల్స్ అండ్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో భాగం కావాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఆటలకు సమయం కేటాయించాలని తెలిపారు. ప్రిన్సిపాల్ మంజునాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయంచాలంటే ఆటలు ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో వేటపాలెం పిఇటి మమత, స్కూల్ పిఇటి శ్రీకాంత్, ఎఎ పాలేటి విజయకుమార్, స్కూల్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

దేవస్థానంలో మంత్రి ఆదిమూలపు సురేష్

దేవస్థానం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - శింగరాయకొండ

పాత శింగరాయకొండలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. దేవస్థానాన్ని ఆయన శనివారం సందర్శించారు. ముందుగా చైర్మన్ పాముర్తి మాధవరావు, కార్యనిర్వాహణాధికారి పి కృష్ణవేణి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా రథాన్ని ఆయన జండా ఊపి ప్రారంభించారు. మండలంలోని 10పంచాయతీల్లో రథం ప్రచారం చేయనుందని వివరించారు. కార్యక్రమంలో మట్ట లక్ష్మీరాజ్యం, ఆగిపోగు మాలకొండయ్య, రాజు, కోటేశ్వరమ్మ, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, సామంతుల రవికుమార్‌రెడ్డి, శీలం రాము, మసనం వెంకట్రావు, యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, ఎంపిటిసి కత్తి ఝాన్సీ, రాపూరి ప్రభావతి, గాలి బుజ్జి పాల్గొన్నారు.

పెళ్లి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సహాయం చేస్తున్న సూర్యశ్రీ

పేద ముస్లిం యువతి పెళ్లి ఖర్చులకు సూర్య శ్రీ వికలాంగుల చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం అందించారు. మరాఠీపాలెం నివాసి షేక్ షామీనా కుమార్తె నోహిరావివాహ ఖర్చులకు రూ.20వేల నగదును సూర్యశ్రీ వికలాంగుల చారిటబుల్ ట్రస్ట్‌లో ట్రస్ట్ చైర్‌పర్సన్ షాహనాజ్, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ బా మాట్లాడుతూ నోహిరా తండ్రి అనారోగ్యంతో చనిపోయాడని, తల్లి షామీనా రిమ్స్ ఆసుపత్రిలో ఆయాగా పనిచేస్తుందన్నారు. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ప్రవాస భారతీయుడు తాటిమల్ల నాగ ఉదయ్ కిరణ్ ఆర్థిక సహకారంతో అందించామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతోపాటు జనసేవ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘంటసాల పాటల పోటీలు

ప్రజాశక్తి - చీమకుర్తి

బహుమతులిస్తున్న మద్దాళి

అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్థంతి సంధర్భంగా అభయ కళారాధన సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాటల పోటీలు శనివారం నిర్వహించారు. స్థానిక శ్రీవిద్యానికేతన్ పాఠశాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ పి రవీంద్రబాబు, శైలజ, హెచ్ఎం శ్రీనివాసరావు, ప్రమీల, వీరాంజనేయులు, పార్వతి, శిరీష, రాణి, అనూరాధ పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో కారుడ్రైవర్ మృతి

ప్రజాశక్తి - అద్దంకి

ఆగిన ఉన్న లారీని కారు ఢీ కొన్న ఘటనలో కారు డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి 2గంటల తరువాత స్థానిక సింగరకొండ సమీపంలోని నామ్ రోడ్డు మలుపులో చోటు చేసుకున్నది. డబ్బుబి ఎకె 1669కారులో డ్రైవర్ ఇస్కా శ్రావణ కుమార్‌రెడ్డి (34)లు హైదరాబాద్ నుండి కారులో నెల్లూరు జిల్లాకి గ్రామానికి వస్తున్న క్రమంలో ఆగిన తమిళనాడుకు చెందిన టిఎన్ 52జె 9499 నెంబర్ గల లారీని ఢీ కొన్న ఘటనలో కారు డ్రైవర్ శ్రావణ కుమార్ రెడ్డి అక్కడ కృక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - కొండెపి

సమ్మెకు కరపత్రాల అందచేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న జరుగు గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. మండలంలోని పెరిదేపి, గోగినేనివారిపాలెం, ముప్పవరం, చోడవరం గ్రామాల్లో ప్రజాసంఘాల నాయకులు శనివారం ప్రచారం చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సి2+50శాతం ప్రకారం మద్దతు ధర నిర్ణయించి చట్టబద్ధహామీ ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీకి కేంద్రబడ్జెట్లో రూ.2లక్షల కోట్లు కేటాయించి 200రోజులు పని దినాలు పెంచాలని, వేతనం రూ.600 ఇవ్వాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం పరచాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కడప ఉక్కును నిర్మించాలని, విద్యుత్ చట్ట సరవణ బిల్లును ఉపసం హరించి స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. భూహక్కుల చట్టంను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవసాయ కూలీల కూలి రేట్లు పెంచాలనే డిమాండ్లతో సమ్మెను జయప్రద చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు, కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెజి మస్తాన్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి జి వందనం, శివ పాల్గొన్నారు.

మొన్న టిడిపిలోకి.. నిన్న మళ్లీ వైసిపిలోకి..

ప్రజాశక్తి - శింగరాయకొండ

మళ్లీ మంత్రి సమక్షంలో వైసిపిలో చేరిన ఇద్దరు వ్యక్తులు

నిన్న వైసిపిని వీడి టిడిపిలో చేరిన వాళ్లలో ఇద్దరు తిరిగి మంత్రి సమక్షంలో వైసిపిలో చేరారు. శుక్రవారం శానంపూడి గ్రామానికి చెందిన 45మంది వైసిపిని వీడి టిడిపిలో ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో చేరారు. శానంపూడి గ్రామంలో వైసిపి పరిస్థితి బాగా లేకనే గతంలో కూడా కొందరు వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరారు. ఇది ఇలా ఉంటే శనివారం వైసిపి నుంచి టిడిపిలో చేరిన తగరం తిరుపాలు, రావినూతల కొండయ్య మళ్లీ వైసిపిలో చేరారు. వీరిద్దరిని మంత్రి ఆది మూలపు సురేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇటు ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అటు మంత్రి ఆదిమూలపు సురేష్ కార్యకర్తల మెడలో కండూవలు మార్చుకుంటూ పోతున్నారు. మంత్రి ఆదిమను సురేష్ దగ్గర మార్కులు కొట్టేసే ప్రయత్నంలో వైసిపి నుంచి టిడిపికి పోయిన వారిని మళ్లీ వైసిపిలో చేర్చుతూ తామే గొప్ప నాయకుల మని చెప్పుకునే ప్రయత్నాల్లో వైసిపి నాయకులు అబాసు పాలౌతున్నారు. 45 కుటుంబాలు టిడిపిలో చేరితే కేవలం ఇద్దరిని తీసుకొచ్చి కండువలు కప్పి చప్పట్లు కొట్టుకోవటం చర్చగా సాగింది.

తహశీల్దార్‌గా భవాని శంకర్

ప్రజాశక్తి - శింగరాయకొండ

ఎం భవానీ శంకర్

నూతన తహశీల్దార్‌గా ఎం భవానీ శంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు బదిలీ కావడంతో శింగరాయకొండ తాహశీల్దార్ కలెక్టర్ దినేష్‌కుమార్ నియమించారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆయన మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని కలిశారు. అయితే తహశీల్దార్ విషయంలో రాజకీయ జోక్యం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ముందుగా నెల్లూరు నుంచి ఎస్ రామయ్య అనే వ్యక్తిని నియమించారు. ఆయన గత సోమవారం బాధ్యతలు స్వీకరించి మంగళవారం వెళ్లిపోయారు. బుధవారం గుంటూరు జిల్లా నుంచి బిఎ జయప్రదరావును నియమించారు. ఆయన గురువారం బదిలీ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం జరగాల్సిన బదిలీలు రాజకీయ నాయకులకు అనుకూలంగా మలుచుకోవడంతో తాహశీల్దార్ల బదిలీల వ్యవహారం విమర్శలకు కారణమైంది. ఇక్కడ కీలకమైన సోమరాజు పల్లి, పాత శింగరాయకొండ, శింగరాయకొండ, కనుమల్ల గ్రామాల్లో వందలాది ఎకరాలపై వైసిపి నాయకుల కన్ను పడింది. ఆ భూముల వ్యవహారంలోనే శింగరాయకొండలోని వైసిపి నేతలు తహశీల్దార్లను ఇక్కడ మంత్రి ప్రమేయంతో మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరుసగా ఇద్దరు తాహశీల్దార్లు వచ్చి వెళ్లిపోవటం శనివారం మరో తహశీల్దార్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది.

సేంద్రీయ ఎరువులతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - టంగుటూరు

సమావేశంలో మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి, పిడి ఉషారాణి

సేంద్రియ ఎరువుల వాడకం ద్వారానే ఆరోగ్యం సాధ్యమని పేస్ కళాశాల సివిల్ డిపార్ట్మెంట్ రాంప్రసాద రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల్లో వర్మీ కంపోస్ట్ అంశంపై 4వ రోజు శిక్షణ జరిగింది. కారుమంచి, మల్లవరప్పాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు పేస్ కళాశాల వర్మీ కంపోస్టు ప్లాంట్‌ను సందర్శించారు. కళాశాల సివిల్ డిపార్ట్మెంట్ హెడ్ రాంప్రసాదరెడ్డి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. సేంద్రియ ఎరువులే ముద్దు అని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎం మల్లికార్జున రావు, వి సురేష్ బాబు, ఎన్‌సిసి కోఆర్డినేటర్ పర్వీ కృష్ణ, కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, ఆర్ వీరాంజనేయులు, ఏఓ ఎం రమణబాబు, కారుమంచి జడ్పీహెచ్ఎస్ పిడి ఆర్ ఉషారాణి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా పెట్లూరు-ధర్మవరం రహదారి

ప్రజాశక్తి - కొండెపి

మండలంలోని పెట్లూరు నుండి ధర్మవరం వరకు ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా గుంతలుగా మారి ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ తెలిపారు. పెట్లూరు, ధర్మవరం మధ్య ఉన్న రోడ్డుపై గుంతలు చూపిస్తూ మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అధికారు లకు ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని అన్నారు. అధికారులు మేలుకొని రహదారి గుంతలు పూడ్చిలని డిమాండ్ చేశారు. రాజారావు గోపి కృష్ణ, పంబా వీరబ్రహ్మయ్య, మాధవ, పోకూరి శివరామయ్య, కట్టా రాము, కిషోర్, మహేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజ్ కుమార్

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చీరాల

సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లతా హాస్పిటల్ ఎండి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజకుమార్ అన్నారు. చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామంలో కమ్యూనిటీ హాల్ వద్ద లత హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ తులసీరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అన్నారు. శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రిజిస్ట్రేషన్లలో అధికారుల ఔదార్యం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎల్‌టిబి తీసుకుంటున్న అధికారులు

పట్టాలు పొందిన లబ్ధిదారులు అనారోగ్యానికి గురై కార్యాలయానికి రాలేక పోతే అలాంటి వారి ఇంటికే వెళ్లి రిజిస్ట్రేషన్ కొరకు వేలిముద్రలు సేకరించి అధికారుల ఉదారతను చాటుకున్నారు. భట్టిప్రోలు పంచాయతీలో ఓ లబ్ధిదారులు అనారోగ్యానికి గురై లేవలేని స్థితిలో ఉండగా ఆమెను ఆటోలో బయటకు రప్పించి వేలిముద్రలు సేకరించి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోతార్లంక శివరామకృష్ణ, కార్యదర్శి కోట శ్రీనివాసరావు, విఆర్ఓ వెంకటేశ్వరరావు, రాచూరు పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా సత్కారం

ప్రజాశక్తి - శింగరాయకొండ

నారాయణను సత్కరిస్తున్న దృశ్యం

స్థానిక మలినేని లక్ష్మయ్య ఫార్మసీ కళాశాల ఫార్మఫెస్ట్ వేడుకల్లో మలినేని లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు ఘనంగా కోటపాటి నారాయణను సత్కరించారు. కోటపాటి నారాయణ ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఎంఇఒగా, జెవివి జిల్లా ఉపాధ్యక్షులుగా, మానవత స్వచ్ఛంద సంస్థలో ఎన్నో సేవలు చేస్తున్నందుకు ఆయనను ఘనంగా సత్కరించారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ తేజోమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రావికొండ శ్రీనివాసరావు, చైర్మన్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ తర్వాత కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజానికి మేలు చేస్తున్న కోటపాటి నారాయణని సన్మానించుకోవడం తమ అదృష్టం అన్నారు.

నేడు సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - టంగుటూరు

మండలంలోని అనంతవరంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఆదివారం ప్రారంభోత్సవం చేయనున్నట్లు సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు పేర్కొన్నారు. సచివాలయ భవనాల ప్రారంభంలో ఎన్నో ఒడి దుడుకులు, వివాదాలను సైతం అధిగమించి అత్యాధునిక సాంకేతికతో, అత్యంత నాణ్యతగా నిర్మించిన అనుబంధ శాఖల భవనాలను పలువురు ప్రముఖులు నేడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవానికి మంత్రి, వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, దర్శి వైసిపి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

ఉత్సాహభరితంగా..

అలరించిన బాలోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులోని పివిఆర్ పాఠశాల ఆవరణలో రెండోరోజైన శనివారం జరిగిన ప్రకాశం బాలోత్సవంలో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. బ్రేక్ ఫం వేస్ట్, మట్టితో బొమ్మలు చేయడం, తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషలలో వృక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆడారు.. పాడారు.. కోలాటం వేశారు. బొమ్మలు గీశారు. సైన్సు ప్రదర్శనలు ఇచ్చారు. వ్యాసరచన, వృక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. ఫ్యాన్సీ డ్రస్సులు వేసి సందడి చేశారు. పద్యభావం, మెమొరీ టెస్ట్, స్పెల్ బీ, జానపద నృత్యం, ఇంగ్లీషు రైమ్స్, శాస్త్రీయ నృత్యం, తెలుగు రైమ్స్, లఘునాటిక, దేశభక్తి గీతాలాపన, కోలాటం ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతి విభాగాలలో విద్యార్థులు, జూనియర్లు, సీనియర్లుగా పాల్గొని అలరించారు. విద్యార్థులు వేలాదిగా తరలిరావడంతో బాలోత్సవం నిర్వహణ ప్రాంతమైన పివిఆర్ బాలుర పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

బహుమతులు అందుకుంటున్న రాచర్ల స్పందన హైస్కూల్ విద్యార్థులు

కోలాటం ఆడుతున్న విద్యార్థులు

మట్టితో బొమ్మలు తయారుచేస్తున్న విద్యార్థులు

పొత్తులు..ఎత్తులు..

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త పొత్తులు తెరపైకి వస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా ప్రహసనంగానే మారింది. ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారనే దానిపై ఓ అవగాహనకు వచ్చాకే టిక్కెట్లు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ప్రజలకు చేరువగా ఉన్న నేతల కంటే డబ్బు సామాజిక అంశాలను మాత్రమే పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేయడమే ఇందుకు తార్కాణం. గెలుపు కోసం అన్ని దారులూ చూసుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వ పనితీరు ప్రజల సంక్షేమం కోసం శ్రమించి ఓట్లు అడిగే పరిస్థితి ఉందా? అంటే కనిపించడం లేదనే చెప్పాలి. ఎందుకంటే పాలకపక్షంలో చూస్తే మంత్రులు మొదలు అందరినీ తారుమారు చేసి అభ్యర్థులుగా ఎంపిక చేస్తున్నారు. సొంత నియోజకవర్గాల్లో గెలుపు సాధ్యం కాదనా? మరేమైనా కారణాలున్నాయా? అంటే పార్టీ నేతలకే అంతుచిక్కని వ్యవహారంగా మారింది. ఇవన్నీ అలా ఉంచితే కొత్త పొత్తులు తెరపైకి వచ్చాయి. కేంద్రంలో పాలన సాగిస్తోన్న బిజెపి రాష్ట్రానికి గానీ, జిల్లాకు గానీ ఏమీ చేయకపోయినా ప్రధాన పార్టీలన్నీ దాసోహమయ్యాయి. బిజెపి అండతోనే ఎన్నికల్లో అధికారుల సహకారం ఉంటుందనే భావనలోకి పార్టీలు వచ్చాయి. ఏమీ చేయకపోయినా ప్రశ్నించే పరిస్థితి లేదు. కేసుల్లో ఇరికిస్తారనే భయం. అదే జరుగుతోంది. అందుకే బిజెపికి జై కొడుతున్నారు. వైసిపి ఎప్పటి నుంచో కేంద్రానికి మద్దతుగా ఉంటే తెలుగుదేశం ఇప్పుడు కొత్తగా జతకట్టింది. పొత్తు పెట్టుకుంటోంది. జనసేనతో ఇప్పటికే కలిసి నడుస్తోంది. జిల్లాలో ఒక స్థానం జనసేనకు కేటాయించింది తెలుగుదేశం. ఇలా పొత్తులు నడుస్తున్నాయి. కనీసం జిల్లాను వెనుకబడిన జాబితాల్లో చేర్చి విభజన హామీలు అమలు చేయని బిజెపికి ఇప్పుడు తెలుగుదేశం, వైసిపి, జనసేన.. మూడూ జిందాబాద్ అంటున్నాయి. జనం మాత్రం హర్షించడం లేదు. రాజకీయ ఎత్తుగడలు తప్ప ప్రజాసంక్షేమం కనిపించడం లేదు. అభ్యర్థుల ఎంపికలోనూ డబ్బు సామాజిక అంశాలే కీలకంగా మారాయి. సీనియర్ నేతలను సైతం పక్కనబెడుతున్నారు. రాజకీయ దక్షత కన్నా సామాజిక సమతూకం.. డబ్బు.. ఈ రెండే ఇప్పుడు ప్రధానపార్టీల అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలుగా ముందుకు వచ్చాయి. సామాజికంగా అభ్యర్థులను రంగంలోకి దింపి ఆయావర్గాల ఓట్లు పార్టీలకు అతీతంగా మొత్తం పడతాయనే అంచనాలకు వస్తున్నారు. ఇదే ప్రమాదకరం.

రెచ్చగొట్టే విద్యలు పెరిగాయి. సోషల్ ఇంజనీరింగ్ పేరుతో మన కులం నేతకు మనోట్లు అన్నీ వేయాలనే వ్యూహాలు నడుపుతున్నారు. వీటిని ఏమనాలో పార్టీలే చెప్పాలి. వీటి వల్ల గ్రామాల్లో కుల వర్గీకరణ జరుగుతోంది. ప్రజల మధ్య ఐక్యత పోతోంది. ఎన్నికల్లో గెలుపు కోసం ఆడే ఆటల్లో వర్గ వైషమ్యాలు పెరుగుతున్నాయి. కక్షలు, కార్పణ్యాలకు దారితీస్తాయి. గ్రామాల్లో గ్రూపులు పెరుగుతాయి. ఇలాంటి వాటిని పార్టీలే ప్రోత్సహించడం సమంజసమా? అనేది ఆలోచించాల్సిన తరుణం.

బాలోత్సవం పండుగ కన్నులవిందుగా సాగుతోంది. రెండు రోజుల పాటు జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి బాలబాలికలు ఆటపాటలతో పోటీల్లో పాల్గొన్నారు. పివిఆర్ ప్రభుత్వ పాఠశాల అందుకు వేదికైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు వివిధ రకాల పోటీల్లో పాల్గొన్నారు. యుటిఎఫ్, జనవిజ్ఞానవేదిక, యువజన, విద్యార్థి సంఘాలు ఈ బాలోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించాయి. ఇలాంటివి ప్రభుత్వ పరంగానూ నిర్వహించాల్సిన అవసరాన్ని కలెక్టర్ దినేష్‌కుమార్ గుర్తించడం మంచి పరిణామం. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి ఇలాంటివి దోహదపడతాయని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ స్పష్టం చేశారు. వాస్తవంగా బాలల్లో పోటీతత్వాన్ని పెంచే కార్యక్రమాలు తగ్గిపోయాయి. ఈ తరుణంలో కొన్ని సంఘాలు, సంస్థలు ఈ తరహా కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయం. విద్యార్థులకు భోజనాలు సహా అన్ని ఏర్పాట్లూ చేశారు. నాలుగు వేదికలు ఏర్పాటు చేసి పోటీలు నిర్వహించి వారిలో కళా నైపుణ్యాలు, పోటీతత్వాలను గుర్తించి ప్రోత్సహించినట్లయింది. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ రోజుల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువులు మొత్తం విద్యావ్యవస్థనే మార్చేశాయి. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ మార్కుల కోసం చదువులు తప్ప సృజనాత్మకతను పెంచేలా లేవు. కనీసం ప్రభుత్వ పాఠశాలల్లోనైనా ఇలాంటివి కనిపిస్తున్నాయి. విద్యార్థులు వివిధ పోటీలు, ఆటపాటలు, ఉపన్యాసాలు, కొత్త కొత్త ఆవిష్కరణలతో పాల్గొన్నారు. తన ప్రతిభాపాఠవాన్ని చాటుకున్నారు. బాలోత్సవం విజయవంతంగా సాగింది.

పర్చూరు ఎమ్మెల్యేపై రాజకీయ ఒత్తిళ్లతో నమోదైన కేసు విషయంలో రాష్ట్ర హైకోర్టు పోలీసుల తీరును తీవ్రంగా తప్పుపట్టింది. ఎమ్మెల్యేలు, ఎంపీల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు వ్యాఖ్యలు పోలీసుశాఖ పనితీరుకు మచ్చగానే చెప్పక తప్పదు. పోలీసుల నడక ఎలా ఉంటుందో విదితం చేస్తోంది. ఎన్నికల్లో ఏ పార్టీకి సంబంధం లేకుండా యంత్రాంగం ఉండాలి. ఎన్నికలను నిజాయతీగా నిర్వహించాలి. ఈ పని లేనందునే పోలీసుశాఖ ఇలాంటి అపవాదులను ఎదుర్కోవాల్సి వస్తోంది.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపులు వంటివి లేవు. బడ్జెట్ ద్వారా జిల్లాకు ఏమీ దక్కలేదు. అయితే అసెంబ్లీకి ఎమ్మెల్యేలే ఆసక్తిగా వెళ్లలేదు. ఇదొక అంశం. జిల్లాకు గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఇప్పటివరకూ ఎన్ని విడుదల చేశారు? ఎంత ఖర్చు చేశారనే చర్చ కూడా సభలో లేవనెత్తలేకపోయారు. ప్రతిపక్ష సభ్యులు సస్పెన్షన్‌కు గురయ్యారు. చర్చల్లో పాల్గొనలేదు. ఇక పాలకపక్షం నుంచీ ఇదే పరిస్థితి. టిక్కెట్లు దక్కని ఎమ్మెల్యేలు, అసంతృప్తివాదులు సభకు రాలేదు. ఆఖరు సమావేశమైనా వెళ్లడానికి ఆసక్తి చూపలేదు. అందరూ నిరాసక్తతలో ఉన్నారు. జిల్లాలో త్వరలో ప్రారంభిస్తామంటున్న వెలిగొండ నిర్వాసితులకు నిధులు వచ్చాయా? అంటే సమాధానం లేదు. నిధులు ఇవ్వకుండా ప్రారంభించడం సమంజసమా? అంటే సమాధానం లేదు. ఇక అధికార యంత్రాంగం కూడా అన్ని పనులూ వదిలేసి ఎన్నికల వ్యవహారాల్లోకి వెళ్లిపోయారు. అధికారులు బదిలీలు జరిగిపోయాయి. ఎస్పీ బదిలీ రాజకీయపేచీలతో సందిగ్ధంలో పడింది.

'రేషన్ డీలర్ల' నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మోదుకూరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఒంగోలు ఆర్యవైశ్య భవన్‌లో ప్రకాశం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కొత్త కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు దివి లీలా మాధవరావు మాట్లాడుతూ డీలర్స్ వ్యవస్థకు సమాంతరంగా ఎండియు వ్యవస్థ ఏర్పాటు. ఆహార భద్రత, పిడియస్ కంట్రోల్ ఆర్డర్ ప్రకారం నియమించిన డీలర్స్‌తో పంపిణీ చేయవలసి వుండగా చట్టానికి విరుద్ధంగా ఉన్న ఎండియు వ్యవస్థను రద్దుచేసి డీలర్స్ ద్వారా పంపిణీ చేపట్టాలన్నారు. డీలర్స్‌కు తెలంగాణాలో ఉన్న విధానం ప్రకారం గౌరవవేతనం, కమిషన్ విధానం అమలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రూ.7500లు, పట్టణ ప్రాంతంలో రూ.10000 గౌరవ వేతనంతో పాటు, క్వింటా బియ్యానికి రూ.150లు కమిషన్ ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 5పై గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం బీమా సౌకర్యం, సంక్షేమ నిధి ఏర్పాటు. చనిపోయిన డీలర్స్‌కు రూ.15000 లు మట్టి ఖర్చులు ఇవ్వలేదని, జీవో నెంబర్ 5ను వెంటనే అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 20 ప్రకారం డీలర్స్‌ను బ్యాంకు కరస్పాండెంట్‌గా నియమించి సామాజిక పెన్షన్లు డీలర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో పొదిలి రత్నం, చింపిరయ్య, వెంకటరెడ్డి, బాషా. పౌల్ సుబ్బారావు, రాజమోహన్ రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల డీలర్లు పాల్గొన్నారు.

జిల్లా కొత్త కమిటీ ఏర్పాటు

సంఘం అధ్యక్షులుగా మోదుకూరి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉడుముల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా కె. రాజమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్తా సుమన్, కార్యదర్శులుగా వెంకటాద్రి, ఖాజా మొహిద్దీన్, సంయుక్త కార్యదర్శిగా సోమిశెట్టి శ్రీనివాసు ఎన్నికయ్యారు.

మెప్మా రుణాల కుంభకోణంపై విచారణ జరిపించండి

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ దినేష్ కుమార్ టిడిపి నేతల విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డ్వాక్రా సంఘాలలో సభ్యులుగా ఉన్న అమాయక పేద, మధ్యతరగతి మహిళలకు తెలియకుండా మెప్మాలో తీసుకున్న రుణాల కుంభకోణంపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను టిడిపి నేతలు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు మాట్లాడుతూ ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, (మెప్మా) పీడీ, సిఇఎంఎం, సిఒలు, ఆర్‌పిలు, ఆయా బ్యాంకుల మేనేజర్లు, నకిలీ డ్వాక్రా సంఘాలను సష్టించిన అధికార వైసిపి పార్టీ నాయకులందరూ కుమ్మక్కై భారీగా మెప్మాలో అవినీతి చేశారని తాము తెలిపామన్నారు. ఇందుకు ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ప్రెస్‌మీట్ పెట్టి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో నాలుగు బ్యాంకుల పరిధిలో ఇప్పటివరకు 12 కోట్ల రూపాయల వరకు కుంభకోణం జరిగినట్లు ధృవీకరించారన్నారు. నకిలీ డ్వాక్రా సంఘాల పేరుతో అమాయక మహిళలకు తెలియకుండా వారి పేర్లపై బ్యాంకు రుణాలు తీసుకొని వారిని మోసం చేశారని ధృవీకరించినా ఇంతవరకు ఎవరిపై చర్యలు తీసుకోలేదన్నారు. అవినీతికి కారకులైన మెప్మా అధికారులపై, అధికార వైసిపి పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎద్దు శశికాంత్ భూషణ్, పెళ్ళూరి చిన్న వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు అంబూరి శ్రీనివాస్, తిప్పరమల్లి రవితేజ, కె.చంద్ర బాబీ, బండారు మదన్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో వెనుకబడుతున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఉద్యోగులు, కార్మికుల హక్కులను కాలరాయడంలో పోటీ పడుతున్నాయని, అభివృద్ధి చేయడంలో మాత్రం వెనుకబడుతున్నాయని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ ఉపాధ్యక్షులు పారాశ్రీనివాసరావు అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే శిక్షణా తరగరులు ఒంగోలులో శనివారం ఎల్‌బిజి భవన్‌లో ప్రారంభమయ్యాయి. శనివారం మొదటి రోజు క్లాసులకు యూనియన్ జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. పారా శ్రీనివాసరావు ప్రారంభించి.. మాట్లాడారు. గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, జిల్లా కార్యదర్శులు బంకా సుబ్బారావు, టి మహేష్, టి రాము, అంగన్‌వాడీ నాయకులు ధనలక్ష్మీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

జల్‌జీవన్ మిషన్ అమలుపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌లో గత 3 సంవత్సరాలలో జల్ జీవన్ మిషన్ పట్టణ పథకంలో కేటాయించి ఖర్చు చేసిన మొత్తాలు, నీరు సరఫరా చేసిన గృహాలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర గహ నిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌషల్ కిశోర్ సమాధానమిచ్చారు.